జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
## సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
సోమవారం, మే 5 2025 www.prajajyothinews.com పేజీలు :10



## మహనీయుల విగ్రహ ఆవిష్కరణ లో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు చింతల





# ప్రాజెక్టుల పేరుతో .. బి ఆర్ ఎస్ దోచుకుంది

- కాంగ్రెస్ చిత్తశుద్ధి తో పనిచేస్తుంది
- ఉమ్మడి నల్గొండ జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు ఇరిగేషన్ పనులు వేగవంతం
- ప్రతి చివరి ఎకరాకు సాగునీరందిస్తాం
- దేశంలోనే రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు
- ప్రతి పేదవాడి కడుపు నింపేందుకే సన్న బియ్యం పథకం పంపిణీ
- సమీక్షా సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి



మిర్యాలగూడ, మే 04,( ప్రజాజ్యోతి ): ప్రాజెక్టుల పేరుతో కోట్ల రూపాయలు దండుకున్న చరిత్ర బి ఆర్ ఎస్ దని... చిత్తశుద్ధితో ప్రజా సంక్షేమం కోసం పనిచేసే ప్రభుత్వం కాంగ్రెస్ దన్నారు రాష్ట్ర నీటిపారుదల శాఖ పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి లు. ఆదివారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని ఎస్పి కన్వెన్షన్ హాల్ లో ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇరిగేషన్ ప్రాజెక్టులు కౌరసరఫరాలపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. సంబంధిత శాఖ అధికారులు ఆయా నియోజకవర్గాల ప్రజాప్రతినిధులతో కలిసి ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు అన్ని నియోజకవర్గాల్లో ఇరిగేషన్ పనులను వేగవంతం చేస్తామన్నారు.గత ప్రభుత్వం లక్ష ఇరవై ఒక్క వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి నామమాత్రపు ఆయకట్టు కు సాగునీరు అందించిందని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు కంకణం కట్టుకున్నామని, ఇందులో భాగంగా ఈ సంవత్సరం బడ్జెట్లో 23,000 కోట్ల రూపాయలను ఇరిగేషన్ కు కేటాయించడం జరిగిందన్నారు. దీంతో పాటు 1100 మంది ఇంజనీర్లను

## వేముల వీరేశం గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు



నకిరేకల్ మే 04 (ప్రజా జ్యోతి)నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం నూతన గృహప్రవేశం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ రెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి,ఎమ్మెల్సీ శంకర్

## తెల్ల దొరలను ఎదురొడ్డి నిలిచిన ధీ శాలి ఓబన్న

- కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబడి ఉంది
- రాహుల్ గాంధీ ఒత్తిడి మేరకే జాతీయ కులగణన
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పై కాంగ్రెస్ ప్రభుత్వం దేశానికి ఆదర్శం
- వడ్డెర కులస్తులకు అన్ని రంగాల్లో పెద్దపీట వేస్తాం
- వడ్డెర కులస్తుల స్మశాన వాటికకు, కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు కృషి
- వడ్డెర కులస్తులు చేసిన సహాయం మరిచిపోలేను మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి





## ఎవ్వరు అధైర్య పడకండి నేనున్నాను

- నా ఆఖరి శ్వాస వరకు మీ వెంటే ఉంటా
- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

# ప్రాజెక్టుల పేరుతో బి ఆర్ ఎస్ దోచుకుంది

- కాంగ్రెస్ చిత్తశుద్ధి తో పనిచేస్తుంది
- ఉమ్మడి నల్గొండ జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు ఇరిగేషన్ పనులు వేగవంతం
- ప్రతి చివరి ఎకరాకు సాగునీరందిస్తాం
- దేశంలోనే రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు
- ప్రతి పేదవాడి కడుపు నింపేందుకే సన్న బియ్యం పథకం పంపిణీ
- సమీక్షా సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి










**మిర్యాలగూడ, మే 04,( ప్రజాజ్యోతి ):** ప్రాజెక్టుల పేరుతో కోట్ల రూపాయలు దండుకున్న చరిత్ర బి ఆర్ ఎస్ దని... చిత్తశుద్ధితో ప్రజా సంక్షేమం కోసం పనిచేసే ప్రభుత్వం కాంగ్రెస్ దన్నారు రాష్ట్ర నీటిపారుదల శాఖ పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి లు. ఆదివారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని ఎస్పి కన్వెన్షన్ హాల్ లో ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇరిగేషన్ ప్రాజెక్టులు కౌరసరఫరాలపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. సంబంధిత శాఖ అధికారులు ఆయా నియోజకవర్గాల ప్రజాప్రతినిధులతో కలిసి ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు అన్ని నియోజకవర్గాల్లో ఇరిగేషన్ పనులను వేగవంతం చేస్తామన్నారు.గత ప్రభుత్వం లక్ష ఇరవై ఒక్క వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి నామమాత్రపు ఆయకట్టు కు సాగునీరు అందించిందని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు కంకణం కట్టుకున్నామని, ఇందులో భాగంగా ఈ సంవత్సరం బడ్జెట్లో 23,000 కోట్ల రూపాయలను ఇరిగేషన్ కు కేటాయించడం జరిగిందన్నారు. దీంతో పాటు 1100 మంది ఇంజనీర్లను కేటాయించి నీటిపారుదల శాఖ బలపడేలాముందుకెళ్తున్నామని చెప్పారు. పూడిక కారణంగా నీటి నిలువ సామర్థ్యం తగ్గిపోయిన అన్ని ప్రాజెక్టులలో పూడికతీత పనులుచేపడుతున్నామని, ప్రత్యేకించి నాగార్జున సాగర్ ప్రాజెక్టు పూడికతీత పనులు కూడా చేపట్టనున్నట్లువెల్లడించారు .ఎస్ ఎల్ బి సి పనులను ముందుకు తీసుకెళ్లేందుకు జాతీయ స్థాయిలో చర్చించి ఒక ఎక్స్పర్ట్ కమిటీని వేసి ఆ కమిటీ సూచనల మేరకు పనులను ముందుకు తీసుకెళ్తామని, త్వరలోనే ఎస్ఎల్బీసీ టన్నెల్ పనులను పూర్తి చేస్తామన్నారు. గత ప్రభుత్వం డిండి ప్రాజెక్టును చాలా కాలం నిర్లక్ష్యానికి గురి చేసిందని, అలాంటిది తాము ఆధికారంలోకి రాగానే 1800 కోట్ల రూపాయలు కేటాయించి టెండర్లు పిలిచి పనుల మెదలు పెట్టామన్నారు. గంధమళ్ళ,ఉదయ సముద్రం ప్రాజెక్టులకు అవసరమైన నిధులు కేటాయించి పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు అన్ని నియోజకవర్గాలలో చేపట్టిన ప్రాజెక్టులన్నింటిని ముందుకు తీసుకు వెళ్ళేందుకు పనులు వేగవంతం చేస్తున్నామని వెల్లడించారు. గత ప్రభుత్వం కాలేశ్వరం పై ఎక్కువ దృష్టి కేంద్రీకరించి కట్టినప్పటికీ అది కూలిపోయిందని,కాలేశ్వరం పై పెట్టిన ఖర్చు రాష్ట్రంలో మిగిలిన అన్ని ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు సరిపోయేద న్నారు. సీతారామ ప్రాజెక్టుకు 67 టీఎంసీల గోదావరి జలాలను కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ ఎండాకాలం లో రాష్ట్రవ్యాప్తంగా మైనర్ ఇరిగేషన్ చెరువులు అన్నిటికీ మరమ్మతులు చేపట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఇరిగేషన్ శాఖలో లస్కర్ల కొరతను తీర్చేందుకుగాను ప్రతి సి ఈ కింద 50 నుండి 100 మంది లస్కర్లను అవుట్సోర్సింగ్ పద్ధతిపై నియమించుకునేందుకు జిల్లా కలెక్టర్లకుఅధికారాలు ఇవ్వడం జరిగిందని, మొత్తం 1800 పోస్టులను 33 జిల్లాలకు కేటాయించామని తెలిపారు. నల్గొండ జిల్లాలో పెండింగ్ లో ఉన్న ఆర్ అండ్ ఆర్ భూ సేకరణను త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆర్ అండ్ ఆర్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డిని మంత్రి ఆదేశించారు.పౌరసరఫరాలపై సమీక్షిస్తూ తెలంగాణ రాష్ట్రం దేశంలోనేఅత్యధిక ధాన్యం పండించిన రాష్ట్రంగా నిలిచిందని గత సీజన్లో 66 లక్షల 70000 ఎకరాలలో 153.5 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించగా, ఈ రబీ సీజన్లో 55 లక్షల ఎకరాల లో 127 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని పండించి మొత్తం 280 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని పండించి దేశంలోనే అధిక ధాన్యం పండించిన రాష్ట్రంగా మిగిలిపోయిందని అన్నారు. దీంతో పాటు సన్న రకానికి 500 రూపాయల బోనస్ ఇస్తున్నామని, యాసంగి ధాన్యం కొనుగోలుకు అన్ని రకాల జాగ్రత్తలు తీసుకొని జిల్లా యంత్రాంగాలను అప్రమత్తం చేశామన్నారు. సన్న బియ్యం పంపిణీ దేశంలోనే చారిత్రాత్మక మార్పు అని, 80 నుండి 84 శాతం జనాభా కు ఉచితంగా ప్రతి మనిషికి ఆరు కిలోల సన్నబియ్యాన్ని ఇస్తున్నామన్నారు. గతంలో ఇచ్చిన దొడ్డు బియ్యం అక్రమ వ్యాపారానికి ఉపయోగపడేదని, జనాలు తినడానికి ఉపయోగపడలేదన్నారు పేదల కోసం సన్న బియ్యం పై 13 కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నామని తెలిపారు.రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి, బ్రాహ్మణ వెల్లంల వంటి కాలువలను సైతం పూర్తి చేయలేదని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రాజెక్టుల కు అవసరమైన నిధులు కేటాయించి చేపట్టడం జరిగిందని ,బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు వల్ల చుట్టుపక్కల భూగర్భ జలాలు పెరిగాయని తెలిపారు.తనకు అత్యంత బాగా నచ్చిన పథకాలలో సన్న బియ్యం పథకం ఒకటని, ఇది పూర్తిగా పేదవాడి పథకం అని, పేదవాడు అన్నం తిని చల్లగా ఉన్నప్పుడే పేద ప్రజల సంక్షేమాన్ని చూసిన ప్రభుత్వంగా ప్రభుత్వం పేరు గడిస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం కాలేశ్వరం పైన రెండు లక్షల కోట్లు ఖర్చు చేసిందన్నారు ఇతర ప్రాజెక్టులను పట్టించుకో లేదన్నారు.ఆర్ అండ్ బి శాఖ ద్వారా ఉమ్మడి నల్గొండ జిల్లాకు అత్యధికంగా 1700 కోట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు.రానున్న రోజుల్లో రాష్ట్రంలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి రోడ్లపై 150 కోట్లు ఖర్చు పెట్టేలా నిర్ణయం తీసుకోవడం జరిగిందని, అలాగే మండల కేంద్రం నుండి జిల్లా కేంద్రానికి జూలైలో రహదారుల నిర్మించేలా నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న చౌకధర దుకాణాలపోస్టులన్నింటిని వెంటనే భర్తీ చేయాలని, 15 రోజుల పాటు సన్నబియ్యం అమ్మేలా చర్యలు చేపట్టాలని పౌరసరఫరాల శాఖ మంత్రికి ఆయన సూచించారు.రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎండాకాలంలోరాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాజెక్టుల కింద నిర్వహణ కోసం నిధులు కేటాయించాలని, ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, శివన్నగూడెం కింద కిస్టాపురం వరకు కాలువలను పొడగించి నట్లయితే ఆ చుట్టుపక్కల ప్రాంతానికి సాగునీరు అందుతుందని, ఎస్ఎల్బీసీ లైనింగ్ కు 442 కోట్లు ప్రభుత్వం కేటాయించిందని, అయితే రానున్న కాలంలో ఎస్ఎల్బీసీ సొరంగం పనులు పూర్తయితే, ఉదయ సముద్రం కింద ఆయకట్టు పెరగడం వల్ల మొత్తం సుమారు మూడు లక్షలకు పైగా ఆయకట్టు పెరగనున్న దృష్ట్యా కాలువ లైనింగ్ తో పాటు, కాలువలను వెడల్పు చేయాలని, తర్వాత లైనింగ్ పూర్తి చేయాలని సూచించారు.పౌరసరఫరాలలో భాగంగా ఆంధ్ర నుండి వస్తున్న ధాన్యాన్ని నియంత్రించాలని, ముఖ్యంగా ఖమ్మం నుండి ధాన్యం ఎక్కువగా వస్తున్నదని, అక్కడి నుండి ధాన్యం రాకుండా చూడాలని, కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యాన్ని త్వరితగతిన మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని, లేనట్లయితే అకాల వర్షాల వల్ల రైతులు ఇబ్బంది పడే ఆస్కారం ఉందని అన్నారు.భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గంధ మల్ల ప్రాజెక్టు కింద భూసేకరణ పెండింగ్లో ఉందని, భూములు కోల్పోయిన రైతుల కు ధర విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే పిల్లయిపల్లి ,ధర్మారెడ్డి కాల్వల పనులను వేగవంతం చేయాలని కోరారు. లస్కర్ల కొరతను తీర్చాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పిల్లాయిపల్లి, బునాదిగాని కాలువ తదితర కాలువల కింద నిర్వహణకు నిధులు కేటాయించాలని కోరారు. శాలిగౌరారం ప్రాజెక్టు షట్టర్లు పనిచేయడం లేదని, గుర్రపు డెక్క ఎక్కువగా ఉందని వెంటనే నిధులు మంజూరు చేసి పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు .ఈ విషయంపై ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ కాలువల కింద భూ సేకరణ పనులు వేగవంతం చేసేందుకు 500 కోట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు .మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న నాలుగు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని కోరుతూ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు కింద కిస్టాపురం వరకు కాల్వను పొడగించాలని, మునుగోడు నియోజకవర్గంలో 148 గొలుసు కట్టు చెరువులు నిర్వహణ లేకపోవడం వల్ల నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోయాయని, వీటికి మరమ్మతులకు బడ్జెట్ కేటాయించాలని, మునుగోడు ప్రపంచంలోనే అత్యధిక ఫ్లోరైడ్ పీడిత ప్రాంతమని ,అందువల్ల ఇరిగేషన్ విషయంలో ప్రత్యేక నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ మాట్లాడుతూ తన నియోజకవర్గంలో చింతపల్లి, కిష్టం పల్లి కింద భూసేకరణను కొనసాగుతున్నదని, నక్కలగండి రిజర్వాయర్ సెంటర్లు పూర్తి చేయాలని, పెల్లి పాకాల రిజర్వాయర్ నిధులు ఆర్థిక శాఖలో పెండింగ్లో ఉన్నాయని, వాటిని మంజూరు చేయించాలని, ఫోగిళ్ల, కొంకలపల్లి, అంబా భవాని ,ఏకెబిఆర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించి అటవీ సమస్యలు ఉన్నాయని, వాటిని త్వరితగతిన పరిష్కరించి పనులు పూర్తిచేసేలా చూడాలని కోరారు.అదేవిధంగా పౌరసరఫరాల శాఖ పై జరిగిన చర్చ సందర్భంగా దేవరకొండ పరిధిలోని రైస్ మిల్లర్లకు ఇదివరకే నిర్దేశించిన ధాన్యం కేటాయింపు లక్ష్యం పూర్తయినందున ధాన్యం కేటాయింపును పెంచి ప్రస్తుత రబీలో వస్తున్న ధాన్యాన్ని మిల్లర్లు తీసుకునే విధంగా ఆదేశించాలని కోరారు . భువనగిరి ఎమ్మెల్యే కుంభం పాటి అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల ధాన్యం కొనుగోలులో తన నియోజకవర్గంలో ఎక్కడ తాలూ, తరుగు పేరుతో ధాన్యాన్ని తీయడం లేదని, ధాన్యం కొనుగోలు చేసిన రెండు రోజుల్లోనే రైతులకు నిధులు ఇస్తున్నామని తెలిపారు. ఇరిగేషన్ కి సంబంధించి బునియాది గాని కాలువ, పిల్లాయిపల్లి కాలువలకు 500 కోట్లు ఇవ్వడం సంతోషమని, అయితే కాల్వపనులను త్వరగా మొదలుపెట్టి పూర్తిచేయాలని , కాలువలకు సంబంధించి భూసేకరణ త్వరితగతిని పూర్తిచేయాలని, బస్వాపురం ప్రాజెక్టు భూసేకరణకు పెండింగ్లో ఉన్న నిధులు వెంటనే మంజూరు చేయాలని, అలాగే ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్లో ఉన్న ఆపరేషన్ ఓటీలను క్లియర్ చేయాలని కోరారు.నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయ వీర్ రెడ్డి మాట్లాడుతూ నెల్లికల్ లిఫ్ట్ ఇరిగేషన్ స్టేజ్ టు కు సంబంధించిన అనుమతులు వెంటనే ఇప్పించాలని, నిడమనూరు చెరువును నింపుకునేందుకు అనుమతి ఇవ్వాలని, నాగార్జునసాగర్ ప్రాజెక్టు కింది ఎత్తిపోతలను గురించి ఆలోచించాలని , జంగిల్ క్లియరెన్స్ కు సంబంధించి పెండింగ్లో ఉన్న కోటి 20 లక్షల రూపాయలు వెంటనే విడుదల చేయాలని కోరారు.శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం మాట్లాడుతూ దేవరకొండ, మునుగోడునియోజకవర్గాలు అత్యధిక ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలని, డిండి ఎత్తిపోతల పథకం పూర్తి చేస్తే ఈ రెండు నియోజకవర్గాలు సస్యశ్యామలమవుతాయని, శివన్న గూడెం రిజర్వాయర్ నుండి నారాయణపూర్ వరకు లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేయాలని, ఉదయ సముద్రం కింద కృష్ణంపల్లి వరకు కాలువను పొడిగించాలని,మునుగోడు నియోజకవర్గానికి ఇటీవల కాలంలో ఫార్మ కంపెనీలువస్తున్నాయని ,దీనివల్ల భూమి సారం కోల్పోతుందని, అందువల్ల వీటిని నిలువ నిలువరించాలని, ధాన్యం సేకరణలో భాగంగా అకాల వర్షాల వల్ల రైతులు ఇబ్బందులు పడకుండా లారీలు ఎక్కువగా ఏర్పాటు చేయాలని, తాలూ,తరుగు వంటివి తీయకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు . ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ దున్నపోతుల గండి భూసేకరణను పూర్తి చేయాలని కోరారు .రాష్ట్ర పౌరసరఫరాల ప్రిన్సిపల్ సెక్రెటరీ డిఎస్ చౌహన్ పౌరసరఫరాల శాఖపై జరిగిన సమీక్ష సందర్భంగా ప్రజాప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.రాష్ట్ర ఆర్ అండ్ ఆర్ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ ఇన్చార్జి కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి ఆర్ అండ్ ఆర్ కు సంబంధించిన సమస్యలపైసమాధానాలు ఇచ్చారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నల్గొండ జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టుల సమీక్ష సందర్భంగా పెండింగ్లో ఉన్నభూసేకరణ, ఇతర సమస్యలకు సంబంధించి వివరణలు ఇచ్చారు.నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి వందన సమర్పణ చేయగా, రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, రాష్ట్ర నీటిపారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జ, ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ లు శ్రీనివాసరావు, అహ్మద్ హుస్సేన్, సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ,యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, నల్గొండ జిల్లా ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీర్ అజయ్ కుమార్, ఇంజనీరింగ్ అధికారులు,పౌరసరఫరాల శాఖ అధికారులు, ఆర్డీవోలు తదితరులు ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.

# మల్లారెడ్డిగూడెంలో శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయం ప్రారంభం

- పాల్గొన్న మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి
- మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి
-బోనమెత్తిన కాంగ్రెస్ రాష్ట్ర నేత
చల్లమల్ల కృష్ణారెడ్డి దంపతులు
- బిఆర్ఎస్ పార్లమెంట్ నేత క్యామ మల్లేష్ కురుమ









**సంస్థాన్ నారాయణపురం, మే 04, (ప్రజాజ్యోతి)** : సంస్థాన్ నారాయణపురం మండలం మల్లారెడ్డిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సురమాంబ కంఠమహేశ్వర స్వామి దేవాలయ ప్రారంభోత్సవం కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చల్లమల్ల కృష్ణారెడ్డి రజిత దంపతుల స్వగ్రామమైన మల్లారెడ్డిగూడెం గ్రామంలో జరుగుతున్న ఈ దేవాలయ ప్రారంభోత్సవం లో శనివారం రాత్రి జరిగిన బోనాల ఉత్సవంలోనూ పాల్గొని బోనం ఎత్తుకున్నారు. ఆదివారం ఉదయం కుటుంబ సభ్యుల సమేతంగా వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బిఆర్ఎస్ మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి, మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ ఇన్చార్జి క్యామ మల్లేష్ కురుమ, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు పాల్వాయి స్రవంతి, గడ్డం మురళీధర్ రెడ్డి, శివరాత్రి కవితా సాగర్, మన్నె ఇంద్రసేనారెడ్డి, నర్రి నరసింహ, నల్పరాజు రమేష్, పలువురు మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ పార్టీల నాయకులు, గౌడ సంఘం నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం గౌడ సంఘం నేతలు ముఖ్య అతిథులను శాలువాలతో సన్మానించారు.

## వేముల వీరేశం గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు





**నకిరేకల్ మే 04 (ప్రజా జ్యోతి)**నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం నూతన గృహప్రవేశం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ రెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి,ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఐఏఎస్,జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఐపీఎస్, టీపీసీసీ ప్రచార కమిటీ ఛైర్మన్ మధు యాష్కి గౌడ్ లు పాల్గొని ఎమ్మెల్యే వేముల వీరేశం కి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమం

**-సినీ గాయని మంగ్లీ తో పాట, బుల్లితెర నటుల ఆట తో ఊర్రుతలూగిన స్టేడియం**
**- వేలాదిగా తరలి వచ్చిన ప్రజలు**

**మిర్యాలగూడ, మే 04,( ప్రజాజ్యోతి ):** కాంగ్రెస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, నియోజకవర్గం లో చేసిన అభివృద్ధి ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మిర్యాలగూడ పట్టణం లోని స్థానిక క్యాంపు గ్రౌండ్లో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ )ఆధ్వర్యంలో కాంగ్రెస్ సంక్షేమ పథకాలపై ప్రచార సంబరాలు పేరిట ఆదివారం భారీ సభ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి,ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్ లు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలను సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా పెద్ద ఎత్తున ప్రచారం చేశారు.ఈ కార్యక్రమం లో సినీ, జానపద గాయని మంగ్లీ తనపాటలద్వారా ఊర్రుతలుగించింది.ఈ కార్యక్రమానికి నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున తరలి వచ్చిన ప్రజలు కేరింతలు కొట్టారు.ఇదే వేదికగా ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఆయన సతీమణి మాధవి, కుమారులు ప్రసన్న కుమార్ రెడ్డి,ఈశ్వర్ గణేష్ రెడ్డి లు పాల్గొన్నారు. బుల్లితెర నటులు డ్యాన్స్ లతో అలరించారు.ఈ కార్యక్రమంలో దీరావత్ స్కైలాబ్ నాయక్, పట్టణ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, పాల్గొన్నారు.



## రవాణా రంగా సమస్యలను పరిష్కరించాలి

**- హెలిప్యాడ్ వద్ద మంత్రులకు స్వాగతం పలికిన రామినేని శ్రీనివాసరావు**



**కోదాడ టౌన్, మే 4 (ప్రజా జ్యోతి):** రమణారంగా సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర లారీ అసోసియేషన్ చైర్మన్ రామినేని శ్రీనివాసరావు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి లను కోరారు. ఆదివారం కోదాడ పట్టణానికి సమీక్ష సమావేశానికి విచ్చేసిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సమావేశం ముగించుకొని హెలి ప్యాడ్ వద్దకు చేరుకోగా అక్కడే ఉన్న మంత్రి కోమ టిరెడ్డి వెంకట్ రెడ్డి,భువనగిరి ఎంపీ సామల కిరణ్ కుమార్ రెడ్డి మరియు రాష్ట్ర ఉన్నత అధికారులకు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో ఘనంగా సన్మాని ంచారు. ఎన్నికల సమయంలో రవాణా రంగానికి అనేక హామీలు ఇచ్చారని హామీలను అమలు చేయవలసిందిగా వారిని కోరారు. ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాల మధ్య సింగిల్ పర్మిట్ విధానం పెద్ద సమస్యగా మారిందని రవాణా శాఖ మంత్రులతో సమావేశం ఏర్పాటు చేసి వీలైనంత తొందరలో పరిష్కరించాలని కోరారు.

## బిజెపి మండల అధ్యక్షుడిగా వనం రామంజి



**హాలియా,మే4(ప్రజా జ్యోతి) :** మండలంలోని పేరూరు గ్రామానికి చెందిన వనం రామంజిని అనుముల మండల బిజెపి పార్టీ అధ్యక్షుడుగా నియమితులయ్యారు.ఆదివారం నల్లగొండ జిల్లా బిజెపి అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి నియామక ఉత్తర్వులు జారీ చేశారు.బిజెపి మండల అధ్యక్షుడిగా నియమితులైన రామంజి పలు సామాజిక సేవలలో పాల్గొన్నారు. తనదైన ముద్ర వేసుకుని విషయం తెలిసిం దే.మండలంలో పార్టీ అభివృద్ధి కొరకు కృషి చేస్తానని తెలిపారు.తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పజెప్పిన మండల ప్రజలకు జిల్లా అధ్యక్షుడు వర్షిత్ రెడ్డికి మాజీ అధ్యక్షుడు కంకణాల నివేదిత శ్రీధర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఆర్థిక సహాయం అందజేత



**చిట్యాల మే 04(ప్రజా జ్యోతి)**చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన బొంత యాదమ్మ సంతాప కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అంతటి పారిజాత నరసింహ గౌడ్ పాల్గొని ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది. అనంతరం ఆ కుటుంబానికి ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి,మాజీ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు చీమల వీరేశం పాల సంఘం చైర్మన్ మారగోని యాదయ్య గారు మాజీ వార్డ్ సభ్యులు కాటం సత్తయ్య,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మేడబోయిన సత్తయ్య ముడుపు యాదిరెడ్డి అంశాల శ్రవణ్ కుమార్ మంకాల శ్రీను గోలి నరేష్ నందిపాటి యాదయ్య ఓర్సు భుక్షం వరికుప్పల నరసింహ గోలి అరవింద్ యూత్ కాంగ్రెస్ నాయకులు అరూరి శివకుమార్ బైకాని స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 5న సర్వేల్ కు మంత్రి తుమ్మల రాక..


### - అధిక దిగుబడులు, ఆధునిక పద్ధతులపై సలహాలు ఇవ్వనున్న శాస్త్రవేత్తలు



**సంస్థాన్ నారాయణపురం, మే 04, (ప్రజాజ్యోతి) :** సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేలు గ్రామంలో ఈనెల 5 సోమవారం జరగనున్న రైతుల ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొననున్నట్లు మండల వ్యవసాయ అధికారిని వర్షిత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఆధునిక పద్ధతుల లో వ్యవసాయ చేసే విధానం, తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడులను సాధించడం వంటి పాలు సూచనలను శాస్త్రవేత్తల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందులో భాగంగా సోమవారం మండలంలోని సర్వేలు గ్రామం రైతు వేదికలో జరిగే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆమె కోరారు.

## ఘనంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ పుట్టినరోజు వేడుకలు

### విషెస్ చెప్పిన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి కోమటిరెడ్డి లు శుభాకాంక్షలు తెలిపేందుకు అధికారులు, కాంగ్రెస్ శ్రేణులతో కిక్కిరిసిన క్యాంప్ ఆఫీస్



**మిర్యాలగూడ, మే 04,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ అర్ ) పుట్టినరోజు వేడుకలను ఆదివారం మిర్యాలగూడ నియోజకవర్గంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలో స్థానిక ఎస్పి కన్వెన్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎన్ ఉత్తంకుమార్ రెడ్డి, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి లు బి ఎల్ ఆర్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. భారీ కేకును కట్ చేసి, స్వీట్ తినిపించారు. ఉదయం నుండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస శ్రేణులు భారీ ఎత్తున చేరుకొని ఎమ్మెల్యేకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు వివిధ గ్రామాలలో కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. సామాజికవేత్తగా ప్రజాసేవలో ఉండి, రాజకీయాలకు వచ్చి స్వల్ప కాలంలోనే ఎమ్మెల్యేగా గెలుపొందిన బిఎల్ఆర్ మరిన్ని పదవులు పొందాలని ఆకాంక్షించారు.

## తెలంగాణ వడ్డెర మేలుకొలుపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా బాలకృష్ణ



**నాగారం మే 4 ప్రజా జ్యోతి.** తెలంగాణ వడ్డెర మేలుకొలుపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ఆలకుంట్ల బాలకృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జరిపేట జైపాల్ తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో ప్రకటించినట్లు తెలిపారు. వడ్డెర ల సంక్షేమం కోసం ఆయన చేస్తున్న సేవకు గుర్తింపుగా పదవిని కట్టబెట్టినట్టు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని వడ్డెర సంఘాలను ఐక్యం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు బాలకృష్ణ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఆలకుంట్ల ఉపేందర్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ రూపాని రాజు రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జ్ శివరాత్రి గోపి రాష్ట్ర కార్యదర్శి బండారి రాజు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఈధుల రమేష్ చంద్ర వెంకన్న మల్లయ్య సతీష్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెల్ల దొరలను ఎదురొడ్డి నిలిచిన ధీ శాలి ఓబన్న

### కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబడి ఉంది
### రాహుల్ గాంధీ ఒత్తిడి మేరకే జాతీయ కులగణన
### బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పై కాంగ్రెస్ ప్రభుత్వం దేశానికి ఆదర్శం
### వడ్డెర కులస్తులకు అన్ని రంగాల్లో పెద్దపీట వేస్తాం
### వడ్డెర కులస్తుల స్మశాన వాటికకు, కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు కృషి
### వడ్డెర కులస్తులు చేసిన సహాయం మరిచిపోలేను
### మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి







**కోదాడ టౌన్ ,మే 4 (ప్రజా జ్యోతి):** తెల్లదొరలను ఎదురొడ్డి నిలిచిన తొలి తరం స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డెర ఓబన్న అని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా వడ్డెర కులస్తులు ఏర్పాటుచేసిన వడ్డెర ఓబన్న విగ్రహాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందన్నారు సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందన్నారు తమ నాయకుడు రాహుల్ గాంధీ ఒత్తిడి మేరకే నేడు కేంద్ర ప్రభుత్వం జాతీయస్థాయిలో కులగనన కు ఆమోదముద్ర వేసింది అన్నారు. బీసీలకు 42% రిజర్వేషన్లపై శాసనసభలో మొట్టమొదటిసారిగా చర్చించింది తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఈ విషయంలో దేశానికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందన్నారు. తాను బీసీ సబ్ కమిటీ చైర్మన్గా బీసీ రిజర్వేషన్ల కోసం కృషి చేశానన్నారు. కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గం తనకు చేసిన సహాయం మర్చిపోలేనని గుర్తు చేసుకున్నారు కోదాడలో వడ్డెర కులస్తుల స్మశాన వాటికకు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేస్తానన్నారు తప్పకుండా వడ్డెర కులస్తులకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ఓబన్న విగ్రహం కోదాడలో ఏర్పాటు చేయడం అభినందనీయమని విగ్రహ ఏర్పాటుకు కృషి చేసిన నాయకులు ఒంటి పులి గోపయ్య ఒంటి పులి వెంకటేష్లను అభినందించారు. విగ్రహ దాత వేముల వెంకయ్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు ఎమ్మెల్సీ ఏసు రత్నం ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరీ పేటి జైపాల్, వడ్డెర సంఘం జాతీయ నాయకులు కృష్ణయ్య రాష్ట్ర నాయకులు ఒంటి పులి గోపయ్య ఒంటి పులి వెంకటేష్ ,నాయకులు ఒంటి పులి శీను, బత్తుల ఉపేందర్, చింతల నాగేశ్వరరావు, లింగయ్య, బండ్ల దాసు, చింతల నాగేశ్వరరావు తదితరులున్నారు.

# రాజ్యాంగబద్ధ నిర్ణయాలను స్వాగతిద్దాం

### -సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి



**హుజూర్ నగర్, మే 4 (ప్రజా జ్యోతి):** భారత ప్రభుత్వం తీసుకునే రాజ్యాంగబద్ధ నిర్ణయాలను స్వాగతిద్దామని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం హుజూర్ నగర్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ వ్యవస్థను నష్టపరిచే భావజాలాన్ని వామపక్ష పార్టీ సమర్థించదన్నారు. ఉగ్రవాద దాడులను అన్ని పక్షాల లాగానే మానవతా వాదానికి వ్యతిరేకమైన హింసను ఖండిస్తున్నట్లు తెలిపారు. తుపాకుల ద్వారానే చరిత్ర మారుతుందనే సిద్ధాంతానికి మేము వ్యతిరేకం అన్నారు. ప్రతి విషయానికి చర్చల ద్వారానే పరిష్కారం లభిస్తుందని సిపిఐ నమ్ముతుందన్నారు. కర్రే గుట్ట ఆపరేషన్ ను వెంటనే నిలుపుదల చేయాలని, అక్కడున్న మావోయిస్టులతో శాంతియుతంగా చర్చలు జరిపి కేంద్ర ప్రభుత్వం ఎన్ కౌంటర్లను నివారించాలని కోరారు. ఈ సమయంలో మావోయిస్టుల కూడా చట్టపరంగా ఉద్యమాలు చేసి ప్రజల్లో మార్పు తీసుకొచ్చేందుకు ప్రయత్నిద్దామని పిలుపునిస్తున్నట్లు తెలిపారు. భారత్, పాకిస్తాన్ల మధ్య ఉన్నది హిందూ ముస్లింల సమస్య కాదని, ఉగ్రవాద సమస్యను అలా చూడవద్దన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ, ఎన్నికల హామీలను సక్రమంగా అమలు చేసేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్యపద్మ, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాంతయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజయ్ నాయక్, మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన, సిపిఐ జిల్లా ప్రధాన ప్రధాన కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దొడ్డ వెంకటయ్య, కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణ, యల్లావుల రమేష్ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా అనాధాశ్రమంలో అన్నదానం

**మిర్యాలగూడ, మే 04,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బి ఎల్ ఆర్ )పుట్టినరోజు సందర్భంగా ఆదివారం కాంగ్రెస్ యువజన నాయకుడు మన్నెం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని మిరియాం ఆనాదఆశ్రమం లో పిల్లల కు బిర్యాని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆద్యక్షుడు గాయం ఉపేందర్ రెడ్డి పాల్గొని పిల్లలకు పంపిణీ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాల ద్వారా ప్రజల ఆధారాభిమానాలు పొంది ప్రజాప్రతినిధిగా గెలుపొందిన బి ఎల్ ఆర్ మరిన్ని పదవులు పొంది ప్రజాసేవలో ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వస్కుల గోపి, ఎడ్ల సురేష్, అప్పనబోయిన రామకృష్ణ, దుండిగాల రామకృష్ణ, పోతుగంటి శ్రీకాంత్, వస్కుల నాగేష్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# ఎవ్వరు అధైర్య పడకండి నేనున్నాను

**- నా ఆఖరి శ్వాస వరకు మీ వెంటే ఉంటా**

**- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**




**భువనగిరి,మే 4 (ప్రజాజ్యోతి)** గత రెండు రోజుల క్రితం కురిసిన అకాల వర్షాలకు భువనగిరి,పట్టణంలోని 26 వ వార్డుకు చెందిన నిషంగి భారతమ్మ,ఇల్లు కూలిపోయిన విషయాన్ని,వార్డు మాజీ కౌన్సిలర్ ఈరపాక నర్సింహ భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే,కుంభం అనిల్ కుమార్ రెడ్డి,దృష్టికితీసుకెళ్లగా మానవతా దృక్పధం తో స్పందించి బాధితులను పరామర్శించి,వారికి మనో ధైర్యాన్ని కల్పించి 25 వేల రూ /ఆర్థిక సహాయం అందించి అండగా నిలబడ్డారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎవ్వరికి ఎటువంటి ఆస్తి నష్టం జరిగిన ప్రభుత్వం తో మాట్లాడి సహాయం అందె విధంగా కృషి చేస్తానని ఎవ్వరు కూడ అధైర్య పడకూడదని నా చివరి శ్వాస వరకు ప్రజల కోసమే పని చేస్తానని అన్నారు.ఆర్థిక సహాయం అందుకున్న బాధితురాలు ఎమ్మెల్యే కు కౌన్సిలర్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ పోత్నక్ ప్రమోద్ కుమార్,మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్, సీనియర్ నాయకులు,భువనగిరి వెంకట రమణ,మైనారిటీ నాయకులు ఎండీ మజహార్,బెండ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# మహనీయుల విగ్రహ ఆవిష్కరణ లో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు చింతల

**- కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు ఇల్యాస్ మొహమ్మద్**





**భువనగిరి,రూరల్ 4(ప్రజాజ్యోతి)**భువనగిరి నియోజకవర్గం లోని,భువనగిరి మండలం లో అనంతారం,గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డా౹౹ బి.ఆర్ అంబేద్కర్ గారి మరియు భారత మాజీ ఉప ప్రధాని డా౹౹ బాబూ జగ్జీవన్ రామ్ గార్ల మహనీయుల విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు క్యమ మల్లేష్,పాల్గొని మహనీయుల విగ్రహావిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశ రాజ్యాంగ నిర్మాత ఆర్థికవేత్తగా రాజకీయ వేత్తగా సామాజిక సంస్కర్తగా రాజ్యాంగ,నిర్మాతగా భారతీయుల గుండెలు ఎప్పటికీ,నిలిచిపోయి మహనీయులు డాక్టర్ భీమ్ రామ్ అంబేద్కర్ అంటరా నితనాన్ని వ్యతిరేకిస్తూ దళితులు మహిళలు కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధులు అంబేద్కర్,బాబు జగ్జీవన్ రాంలు అని అన్నారు.ఈ కార్యక్రమం లో యాదాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు ఇల్యాస్ మొహమ్మద్ నాయ కులు, పార్టీలకతీతంగాకార్యకర్తలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బ్రిడ్జిని పట్టించుకునే నాధుడు లేడా ఇంకెంత మంది ప్రాణాలు పోయేదాకా చూస్తారు.

**- భూక్య సంతోష్ నాయక్**

**- లంబాడి హక్కుల పోరాట సమితి**






**భువనగిరి,మే 4(ప్రజాజ్యోతి)**భువనగిరి మండల పరిధిలో ని హన్మాపూర్ బ్రిడ్జిని మరమ్మతు చేయాలని ప్రయాణికులతో కలిసి రాస్తారోకో,చేసిన లంబాడి హక్కుల పోరాట సమితి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు భూక్యా సంతోష్ నాయక్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి,నుండి జైదాపూర్ కి వెళ్లే మార్గంలో భువనగిరి వద్ద ఫ్లైఓవర్,నిర్మించడం జరిగింది, అట్టి బ్రిడ్జి పూర్తిగా గుంతల మయంగా, సీకులు పైకి తేలడం జరిగింది,నిత్యం రద్దీగా ఉండే ప్రాంతం అది నిత్యం కూలీలు,రైతులు,పేద ప్రజలు ద్విచక్ర వాహనాల మీద,సైకిల మీద రోజు బోనగిరి కి దినసరి కూలికి వస్తూ ఉంటారు,,కనుక రాత్రి సమయంలో ఆ గుంతలు కనిపియ్యక అనేకమంది అందులో పడి ప్రాణాలు కోల్పోవడం జరుగుతుంది. గాయాల పాలవడం జరుగుతుంది.హాస్పిటల్లో లక్షల డబ్బులు ఖర్చు అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.,పేద ప్రాణాలు అంటే వీళ్ళకి లెక్క లేదా ఇంకా ఎన్ని ప్రాణాలు తీస్తారు ఇప్పటికైనా ప్రయాణికుల సౌలభ్యం కొరకు అట్టి బ్రిడ్జిని మరమ్మతు చేసి మరో ప్రాణం పోకముందే చర్యలు చేపట్టాలని ఆర్ అండ్ బి వ్యవస్థని కోరడం జరిగింది,ఈ కార్యక్రమంలో మహిళలు, రైతులు,ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు

# గుండాలమోడల్ స్కూల్లో ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం



**గుండాల మే 3 ( ప్రజా జ్యోతి)** ఏప్రిల్ నెలలో విడుదల చేసిన ఇంటర్ , పదవ తరగతి ఫలితాలలో గుండాల మండలంలోని మోడల్ స్కూల్ లో చదువుతున్న విద్యార్థులు కార్పొరేట్ పాఠశాల కళాశాలలకు ధీటుగా ఉత్తీర్ణత సాధించారు. గుండాల మండలంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల( మోడల్ స్కూల్) జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్ల కోసం విద్యార్థిని, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ జి రాము ఓ ప్రకటనలో తెలిపారు. మోడల్ స్కూల్, కాలేజీలో ఎంపీసీ 40, బైపిసి 40, సీఈసీ 40, ఎంఈసి 40 సీట్లు అందుబాటులో ఉన్నాయని, మే 20 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. అనుభవం, అర్హత కలిగిన ఫ్యాకల్టీతో ఉత్తమ బోధన అందిస్తూన్నమని అర్హులైన వారికి హాస్టల్ వసతి కూడా అందుబాటులో ఉంటుందని, ఈ సువర్ణ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు.

# తల్లిదండ్రులను వదిలి ఉండలేక నవవధువు ఆత్మహత్య



**హుజూర్ నగర్ మే 04 (ప్రజా జ్యోతి)** తల్లిదండ్రులను వదిలి వెళ్లలేక నవ వధువు ఆత్మహత్య చేసుకున్న సంఘటన హుజూర్ నగర్ పట్టణంలో చోటు చేసుకుంది.ఎస్ఐ ముత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం హుజూర్ నగర్ పట్టణానికి చెందిన షేక్ ఖసీంబీ తన 19 ఏళ్ల కుమార్తె షేక్ మహబూబి, ఏప్రిల్ 30 న చింతలపాలెం గ్రామానికి చెందిన షేక్ యూసఫ్ ను వివాహం చేసుకుంది. మే 3 న తన భర్త తో కలిసి పుట్టింటికి వచ్చింది. ఆదివారం ఉదయం 9.30 గంటల సమయంలో మృతురాలు బాత్ రూం లో స్నానానికి వెళ్లి ఇనుప కడ్డీకి ఉరి వేసుకుని చనిపోయిందని తల్లి ఖాసీంబి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# క్రీడలు మానసిక శారీర దృఢత్వానికి పాటుపడతాయి

**-రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభించిన**

**-సి ఐ చరమందరాజు, న్యాయవాది సామల రాంరెడ్డి**



**హుజూర్ నగర్ మే 04 (ప్రజా జ్యోతి)**క్రీడలు మానసిక శారీర దృఢత్వానికి పెంపొందించుటకు దోహదపడతాయని హుజూర్నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సామల రాంరెడ్డి అన్నారు. ఆదివారం ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ధారా రాంబాబు మెమోరియల్ రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ఎన్ఎస్పి క్యాంప్ పాఠశాల గ్రౌండ్లో ప్రారంభించారు. అనంతరం ప్రముఖ క్రికెట్ క్రీడాకారుడు దివంగత ధారా రాంబాబుకు ఘనమైన నివాళులర్పించారు ఈ సందర్భంగా హుజూర్నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమంద రాజు బౌలింగ్ చేయగా న్యాయవాది బార్ అసోసియేషన్ అధ్యక్షులు రామ్ రెడ్డి బ్యాటింగ్ చేశారు.అనంతరం సీనియర్ క్రీడాకారుడు దొంతగాని రాజా రమేష్ అధ్యక్షతన జరిగిన రాంబాబు సంస్మరణ సభలో సిఐ చరమంద రాజు సామల రాం రెడ్డి మాట్లాడుతూ పాతకాలంలో చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించేవారని నేడు ఆ పరిస్థితి లేకుండా పోయిందని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. నేటి తరం పిల్లలుచదువుల పట్ల శ్రద్ధ వహిస్తూ ఆటలకు దూరంగా ఉంటున్నారని చదువులతో పాటు ఆటలు కూడా ముఖ్యమని ప్రతి ఇంట్లో తల్లిదండ్రులు పిల్లలకు నేర్పాలని తెలిపారు. సమాజంలో మంచి గుర్తింపు పేరు ప్రతిష్టలు రావాలంటే ఆటలు దోహదం చేస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్, పట్టణ బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్ గౌడ్సీనియర్ క్రికెట్ క్రీడాకారులు బొప్పన వెంకటేశ్వర్లు, గొంగటి మధుసూదన్ రెడ్డి, భాష, బెల్లంకొండ ఉపేందర్, దేవిశెట్టి రవి, పంద్ల హుస్సేన్ గౌడ్, కుక్కడపు నరసింహారావు, క్రికెట్ కోచ్ కాజా, మోహన్ రావు, నున్న రామారావు, సరికొండ గణపతి రాజు, ఆర్గనైజర్స్ రజాలి బాబా, గొల్లగోపు నవీన్, కర్నే కృష్ణ క్రీడాకారులు, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.